శ్రీ రామ చంద్ర మిషన్®
సభ్యులకు మాత్రమే

ECHOES INDIA

జనవరి 2013 సంపుటి 6, సంచిక 1

# హ్యాపీ న్యూ ఇయర్!

## తీవ్ర వత్తిడిలో గడిచిన సంవత్సరం

2012 సంవత్సరం మాస్టరుగారిని జీవితానికే ప్రమాదకరమైన తీవ్ర అనారోగ్యానికి గురయ్యేలా చేసి ముగిసింది. జూలై మాసంలో వారి తీవ్రమైన అనారోగ్యం తిరుప్పూరులో జరిగిన తమ జన్మదినోత్సవాలకు దూరంగా ఉండేలా చేసింది. ఆ తరువాత ఆయన ఆగష్టు పదిహేనున మణపాక్కం ఆశ్రమంలో తాను ప్రెసిడెంటుగా విరమించుకుంటున్నట్లు ప్రకటించడం కోసం ఒక ప్రత్యేక భండారాకు పిలుపునిచ్చారు. అతి తక్కువ వ్యవధిలో అక్కడ ఇరపై వేల కంటే ఎక్కువ సంఖ్యలో సమావేశమైన అభ్యాసీల సమక్షంలో తన నిర్ణయాన్ని మార్చుకుని, సోదరులు కమలేష్ పటేల్ గారిని వైస్-ప్రెసిడెంటుగా నియామకం చేసి తన నిర్వహణా భారాన్ని వారికి అప్పగించారు. ఆ రోజు నుండి, ఆయన బలం క్రమక్రమంగా పుంజుకుంటూ వస్తోంది.

గత మూడు నెలల్లో, మాస్టరుగారు తన ఆరోగ్యాన్ని పునరుద్ధరించుకోవడంలో ఖచ్చితంగా పెద్ద-పెద్ద అడుగులు వేసారనే చెప్పాలి. మెల్ల-మెల్లగా, ఆక్సిజెన్ సిలిండరు తీసివేయడం, ఆ తరువాత చక్రాల కుర్చీ అవసరం లేకపోవడం జరిగింది. ప్రస్తుతం మాస్టరు గారు తన చేతి కఱ్ఱ సహాయంతోనూ, ఒకరి భుజాన్ని ఆధారంగా చేసుకుని ధ్యాన మందిరంలోకి నడుస్తూ వచ్చి, మన మాస్టర్ల చిత్ర పటాలకు పూలదండలు వేయగలుగుతున్నారు. ఆయన కారులో ప్రయాణిస్తున్నారు, ఆశ్రమంలో తన గోల్ఫ్ కార్టులో తిరగగలుగుతున్నారు. ఆయన భారతదేశంలో మళ్ళీ ప్రయాణించడం మొదలు పెడతానని కూడా చెప్తున్నారు. ఈలోగా అభ్యాసీలు మణపాక్కం ఆశ్రమంలోకి విపరీతంగా వస్తూ ఉన్నారు, వారి కోసం మాస్టర్ సత్సంగాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఆయన తన నిర్వహణ కార్యాలకు, ఈమెయిల్స్ వ్రాయడం కోసం తన సమయాన్ని, బలాన్ని ఉపయోగించగలుగుతున్నారు.

"గాయత్రి" కి వెళ్ళిన తరువాత మాస్టరు గారి ఆరోగ్యం త్వరితంగా పుంజుకుంటున్నట్లనిపించింది. ఆయన అకస్మాత్తుగా ఆశ్రమానికి వచ్చి సత్సంగ్ నిర్వహిస్తూ అభ్యాసీలను ఆశ్చర్యపడేలా చేస్తున్నారు.

కొన్ని రోజుల క్రితం, సో॥ మాధవ ఇంట్లో ఉన్నపుడు, ఒక అభ్యాసీ మాస్టర్‌గారితో, "మాస్టర్, ఇక ఇప్పటినుండి, మీకు ఇక నొప్పి ఉండదు. మీరు చాలా బాధపడ్డారు" అన్నారు. మాస్టర్ ఉల్లాసంగా వికసించి వారి కుడిచేయి ముందుకు చేసి, "తథాస్తు," [అలా జరుగును కాక] అన్నారు. ఈ కొత్త సంవత్సరం, మాస్టర్‌గారి జీవితంలో నవవసంత కాలాన్ని తెచ్చి, ఆయనకు ఆరోగ్యమూ సంతోషమూ ఇస్తుందని ఆశిస్తూ ప్రార్థిస్తున్నాము.



మాస్టర్‌గారి కొత్త సంవత్సరం "గాయత్రి"లో వేకువఝామునే తయారై, వారి కుటుంబ సభ్యులను అక్కడ ఉన్న కొంతమంది అభ్యాసీలను పలకరించడంతో మొదలైంది. ఆశ్రమానికి వెళ్ళి అక్కడ ఉన్న అభ్యాసీలందరినీ కలవాలన్న ఉత్సాహంతో, మాస్టర్ తమ అన్ని పనులనూ త్వరగా ముగించేశారు. మాస్టర్‌గారు ఆశ్రమానికి సమయానికి ముందే చేరారు. అక్కడ ఆశ్రమంలో దాదాపు 7500 మంది అభ్యాసీలు ఉన్నారు. అభ్యాసీలు, పిల్లలు పెద్ద పంక్తిలో నిలచి మాస్టర్‌గారు లోపలికి వస్తున్నపుడు ఆయన్ని ఆహ్వానించారు. మాస్టర్‌గారు పూర్తి ఒక గంట పాటు "సత్సంగ్" నిర్వహించారు. సత్సంగ్ తరువాత, మాస్టర్ ప్రసంగిస్తూ 'దురభిప్రాయం' గురించి ప్రస్తావించారు. దురభిప్రాయం అంటే "ముందస్తుగానే తీర్మానించుకోవడం"; మనం ఇంకొకరి పట్ల నిర్ణయం ముందే తీర్మానించుకోవడం వల్ల దురభిప్రాయం వస్తుంది. మన గురించి మనం తీర్మానించుకోవడం కూడా దురభిప్రాయమే; "నా గురించి నేను తీర్మానించుకొన్నప్పుడు, ఆ నిర్ణయంతో నన్ను నేను, ఆత్మనింద చేసుకొన్నట్లే." తరువాత,"ఆనందం మానవ జీవితపు లక్ష్యం కాదు. మానవ జీవితపు లక్ష్యం – వికాసం" అని ఆయన అన్నారు.

ప్రసంగం తరువాత, ఆయన ఆడిటోరియం బ్లాక్‌కు వెళ్ళారు. తాను అలసిపోయి ఉన్నప్పటికీ, ఆయన చాలా మంది అభ్యాసీలను కలసి మిషన్ సంగతులు చర్చిస్తూ, కానుకలు ఇచ్చి పుచ్చుకుంటూ, పసిబిడ్డలకు పేర్లు పెడుతూ గడిపారు. ఆశ్రమంలో మధ్యాహ్నభోజనం చేసి మాస్టర్ ఒంటి గంటకు "గాయత్రి"కి తిరిగి వెళ్ళారు. మళ్ళీ సాయంకాలం; ఆయన, ఆ రాత్రే తమ దేశాలకు ప్రయాణమవుతున్న ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ అభ్యాసీలను కలసి పరామర్శించారు. మాస్టర్, ఆయన చేసిన ఐరోపా ప్రయాణాల గురించి మాట్లాడడం ప్రారంభించారు.

మాస్టర్ మాట్లాడుతూ, "బాబూజీ, జ్ఞానం పట్ల అజ్ఞానం, మళ్ళీ అజ్ఞానం గురించి మాట్లాడారు. ఈ రెండు అజ్ఞానాలకూ తేడా ఏమిటి? మొదటి తరహా అజ్ఞానంలో మీకు ఏమీ తెలియదు; రెండవ తరహా అజ్ఞానంలో మీకు అన్నీ తెలిసినా, ఏమీ తెలియదు. జ్ఞానం అనంతమైనది. జ్ఞానాన్ని మనం ఎప్పటికీ ఖాళీ చేయలేము." అన్నారు.





## అక్టోబర్ 2012

అక్టోబర్ మొదటి రెండు వారాల్లో మాస్టర్‌గారి ఆరోగ్యం కుదుటపడింది. వారి ఉదయపు రోజువారీ దినచర్యలో ఫిజియో థెరపీ, విరామం, బ్రేక్‌ఫాస్ట్ ఉండేవి. సాధారణంగా మాస్టర్‌గారు బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్నప్పుడు, వారికి వార్తా పత్రికను చదివి వినిపించేవారు. తరువాత ఆయన తన ఇ – మెయిల్ పని చేసుకొనేవారు.

అక్టోబర్ 12, శుక్రవారంనాటి ఉదయం, 9 గంటల సత్సంగ్ తరువాత ఆయన డార్మిటరీ 'అ' కి వచ్చి పూనే అభ్యాసీలను కలిసారు. ఆయన ఒక ప్రసంగం ఇచ్చిన తరువాత సత్సంగ్ నిర్వహించారు.

శనివారం 13వ తేదీన, మాస్టర్‌గారి కాటేజ్ నవీకరణ పనులు మొదలయ్యాయి. కాటేజ్‌లో భాగాలు తీసి కొత్తగా తయారు చేసేపనులు మొదలు పెట్టారు.

ఒకసారి మధ్యాహ్న భోజనం తరువాత, మాస్టర్‌గారు దాదాపు ఒక గంటసేపు మాట్లాడారు. పదిహేను మందికి పైగా ఫ్రెంచ్ అభ్యాసీలు ఆయనను కలవడానికి వచ్చారు. మాస్టర్‌గారు పాతరోజులు గుర్తు తెచ్చుకుంటూ, ఒక సోదరిని ఆమె పేరు గుర్తు చేసుకొని చెప్పినప్పుడు వారిలో ఉన్న ఆ సోదరి భావుకతతో ఉద్విగ్నురాలైంది. మనం ప్రేమిస్తే మనకు జ్ఞాపకం ఉంటుంది అని మాస్టర్‌గారు అన్నారు. భౌతికపరమైన ఒక వాసన, మనం చూసిన, విన్న విషయాల జ్ఞాపకాలు గుర్తుకు వచ్చినపుడు కూడా , ఆ జ్ఞాపకాలతో సంబంధం ఉన్నప్పటి ప్రత్యేక సంఘటనలు వర్తమానంలో జరిగినట్లు గుర్తుకు వస్తాయని ఆయన అన్నారు.

అక్టోబర్ 14, ఆదివారం ఒక అసాధారణమైన రోజు. దాదాపు మూడు నెలల తరువాతమాస్టర్‌గారు మెడిటేషన్ హాల్‌కు వచ్చి ఒక గంట సేపు సత్సంగ్ నిర్వహించారు. ఆ తరువాత, సోదరులు మాధవ ఇంటికి వెళ్ళి, ఆరు బయట కూర్చుని ఉండగా, సోదరులు కణ్ణన్ తమ సాధారణ ఆదివారపు దినచర్యగా భగవద్గీతలోని ఒక అధ్యాయాన్ని చదివి, ఆ సంస్కృత శ్లోకాలకు వ్యాఖ్యానం వినిపించారు.

అక్టోబర్ 21, శనివారం మాస్టర్‌గారు కోలుకున్నారని చెప్పడానికి ఇంకొక మైలు రాయి లాంటిది. వారు తన చేతి కఱ్ఱను ఊతంగా వాడుతూ, ఒకే మనిషి సహాయంతో నడిచి వచ్చారు. ఇరాన్ నుంచి వచ్చిన సోదరీ అభ్యాసుల బృందాన్ని కలిసారు. ఆయన, వాళ్ళతోనూ, హాల్‌లో ఆయన చుట్టూ చేరిన ఇంకా చాలా మందితోనూ చాలాసేపు సంభాషించారు. అక్కడ ఉన్నవారిపైన మాస్టర్‌గారి పని అతి సూక్ష్మంగా, లోతైన స్థాయిలో జరగడం అక్కడ ఉన్నవారు గ్రహించగలిగారు.

ఆధ్యాత్మిక క్రియాక్రమంలో ఆరంభమూ, అంతమూ ఉండవని మాస్టర్ అన్నారు. ఈ పని ఎప్పటి నుండో జరుగుతూ ఉంది; జరుగుతూనే ఉంటుంది; ఇంకా వర్తమానంలో చేయాల్సిన పని ఇంకెంతో ఉంది. ఇప్పటి వరకూ ఏ పనీ జరగలేదని అనుకోవడం మన అహంకారమే.

మనం ఇప్పుడు చేస్తున్నది మనకంటే ముందు ఎంతోమంది పూర్వీకులు చేసిన పనికి తరువాతి అనుబంధమైన పనే. ఇప్పటి వరకూ ఏమీ జరగలేదని మన అహం అనుకోకుండా మనం జాగ్రత్తపడాలి. దీనికి బదులుగా, మనం అణకువతో, ప్రేమపూర్వకంగా పని చేస్తూ పోవాలి.

ఒకరోజు సాయంత్రం, మాస్టర్ ఆరోగ్యం బాగులేక బయటకు రాకపోయినప్పటికీ, డిబేట్ పోటీలో రెండవ బహుమతి గెలిచిన ఒమేగా స్కూల్ నుండి వచ్చిన పిల్లల్ని కలిసారు. వాళ్ళను కలవడానికి ఆయన ఆనందంగా ఉన్నారు. వారితో కలిసి, వారి మాటలు విని, తమ స్వానుభవాలను పిల్లలతో పంచుకొన్నారు. సోదరులు ఎ.పి.దురై మాస్టర్‌గారిని కలవడానికి వచ్చి తమిళనాడులోని వివిధ సెంటర్‌లలో తాను చేసిన పర్యటనల గురించి వివరించారు. ఆ సెంటర్లలో కనిపిస్తున్న అభివృద్ధి, కేవలం మాస్టర్‌గారి అలసటలేని కృషి, వారు అనేక మార్లు ఆ నగరాలను, అక్కడి సెంటర్లను సందర్శించడం వల్లనే సాధ్యమైందని తెలిపారు. 30–40 సంవత్సరాల వయస్సు ప్రయాణాలు చేయటానికీ, ఏదైనా పని ప్రభావవంతంగా చేయటానికీ, మంచి సమయమనీ, మన వయస్సు పెరిగేకొద్దీ, ప్రయాణాలకు శారీరక అలసట అడ్డంకి అవుతుందనీ మాస్టర్‌గారు అన్నారు.

ఒకరోజు మాస్టర్‌గారు ఆశ్రమంలో తిరిగి చూస్తూ, కాటేజ్ నవీకరణ పనులను, మెడిటేషన్ హాల్‌లో జరుగుతున్న పనులను చూడడానికి వెళ్ళి, డార్మిటరీ 'అ' లో ప్రసంగంతోబాటు సిట్టింగ్ ఇచ్చి, కాంటీన్‌కి వెళ్ళి, ఆగిన ప్రతిచోటా అభ్యాసీలతో సమయం గడిపారు. ఆశ్రమంలో ఆయన అంతగా తిరగడం, ఆయన ఆరోగ్యంపై ప్రభావం చూపింది. ఆయన చాలా



అలసిపోయి కనిపించారు, మిగిలిన రోజంతా నొప్పి, బాధలో గడిపారు. ఆ సాయంత్రం ఆయన కులాసాగా లేరు; డాక్టర్లు చేసిన పరీక్షలు, అది వత్తిడి, అలసటల వల్ల మాత్రమే అని తెలిపాయి.



అక్టోబర్ చివరి రోజుల్లో, మాస్టర్‌గారికి కాస్త జ్వరంగా ఉందింది. చాలా సాయంత్రాలు ఆయన పడుకునే ఉండేవారు; ఆయనకు సలైన్ ఎక్కించాల్సి వచ్చేది. వీపువెనుక ఆధారంతో మంచంపైనే కూర్చోగలిగేవారు. ఎక్కువ మాట్లాడకుండా, నీరసంగా కనిపించేవారు. "నాకు ఏమీ తినాలని లేదుకానీ, వీళ్ళందరూ నాకు తినిపించి, నేను ఏదో ఒక ఆహారం తీసుకొని తీరేట్లు చేస్తున్నారు" అని అనేవారు.



బెంగుళూరు సమావేశం జరుగుతున్నప్పుడు, సోదరులు కమలేష్, సాయంత్రపు సత్సంగ్ అసాధారణంగా, అలౌకికంగా ఉండిందని మాస్టర్‌గారికి చెప్పారు. దీనికి కారణం, అభ్యాసీలందరూ తయారీతో ఉండడం అని మాస్టర్ అన్నారు. అభ్యాసీలందరూ మణపక్కంలో సమావేశానికి వచ్చే ముందు సిట్టింగ్స్ తీసుకొన్నారని, బెంగుళూరుకు నుండి వచ్చిన ఒక ప్రిఫెక్ట్ ధృవీకరించారు. "అవును, దానికి కారణం నిర్మలీకరణం" అని మాస్టర్ అన్నారు. మాస్టర్‌గారిని కలవడానికి వచ్చే వాళ్ళందరం ముందుగా సిట్టింగ్స్ తీసుకుని రావడం అవసరం. అప్పుడే మాస్టర్ మనపై ఎల్లప్పుడూ కురిపించే ప్రేమ అనే కానుకను అందుకోగలగడానికి సంసిద్ధులమై ఉంటాం.

## నవంబర్ 2012

మాస్టర్‌గారి ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉండి, తీసుకుంటున్న యాంటీబయోటిక్ మందులు ఆయనను ఎప్పుడూ మత్తుగా, మొద్దుబారినట్లుగా ఉండేలా చేసాయి. 'బైపాప్' యంత్రం లేకుండా ఆయన సరిగ్గా ఊపిరి పీల్చుకోలేక పోయేవారు. అయినా, వారి ఊపిరితిత్తుల్లో చేరిన నీరు తొలగిపోయిన తరువాత ఆయన ఆరోగ్యంలో మంచి అభివృద్ధి కనిపించింది. శరీరం లోపలి అవయవాలు ఏవీ వ్యాధిగ్రస్తం కాలేదని నిరూపణ చేసుకోవడానికి ఒక సి.టి స్కాన్ కూడా చేశారు.

దీపావళికి కొన్ని రోజుల ముందు, సో॥ భాస్కరన్, ప్రత్యేకంగా తయారు చేసిన మిఠాయిలను తెచ్చారు.

తయారు చేసేప్పుడు, మిఠాయిలు త్వరగా పాడైపోకుండా ఉండడానికి చేతులు తడి లేకుండా చూసుకోవాలి అని మాస్టర్ నిర్దేశించారు. ఏ పనైనా, లోపం లేకుండా, పరిపూర్ణతతో, సునిశిత దృష్టితో చేయడం లో వారికి వారే సాటి.

నవంబర్ 9, శుక్రవారం నాడు ఆశ్రమంలో సోదరులు కమలేష్ పటేల్‌గారు చాలా వివాహాలు చేసిన తరువాత, అభ్యాసీ జంటలు, మాస్టర్‌గారిని కలవడానికి వచ్చారు. ఆయన వారందరికీ ఒక సిట్టింగ్ ఇచ్చారు.

సాయంత్రంపూట, వారి ఫిజియో థెరపీ అయిన తరువాత ఆయన బయటకు నడచి వచ్చి ముందు గదిలో కూర్చొనేవారు. ఆయన చుట్టూ కొంతమంది అభ్యాసీలు గుమిగూడగానే, ఆయన తన కళ్ళను మూసుకొనేవారు – అది వాళ్ళకు ఆయన సిట్టింగ్ ఇవ్వడం మొదలు పెట్టినట్లుగా అనిపించేది. ఒక 30 నిమిషాల తరువాత, ఆయన కళ్ళు తెరచి అందరికీ 'శుభరాత్రి' చెప్పి లోపలికి వెళ్ళిపోయేవారు.

గత కొద్దిరోజులుగా, మాస్టర్‌గారు సాయంత్రం వచ్చి హాల్‌లో కూర్చోవడం, అభ్యాసీలు ఆయన చుట్టూ చేరగానే ఆయన కళ్ళు మూసుకోవడం, వారి ప్రతి సాయంత్రపు దినచర్యగా మారింది. ఆయన "ప్లీజ్ స్టార్ట్" (ధ్యానం ప్రారంభించండి) అని చెప్పకుండానే, చివరలో "దట్సాల్" అని అన్న రోజులు కూడా ఉన్నాయి. ఒకనాటి సాయంత్రం, మాస్టర్ తమ గదిలోకి వెళ్ళిన తరువాత, రెండు రోజులుగా ఆయనను కలవడానికి ప్రయత్నిస్తున్న నాగపూర్ సెంటర్‌కు చెందిన కొంత మంది పిల్లలు ఆయన గదిలోకి వచ్చారు. వారిలో ఒకరు " మీరు త్వరగా ఆరోగ్యవంతులవ్వండి మాస్టర్. మేం మిమ్మల్ని ప్రేమిస్తున్నాం మాస్టర్" అని అన్నప్పుడు, "నాకు తెలుసు. అందుకే నేను జీవిస్తున్నాను" అని మాస్టర్ అన్నారు. ఆయన అలా అన్నప్పుడు, ఆయన ముఖంలో ప్రకటితమైన ప్రకాశం అందరికీ కనపడింది.

నవంబర్ 11, ఆదివారం. మాస్టర్‌గారు, యాంత్రికంగా నడిచే తమ చక్రాల కుర్చీని మలుపులవద్ద సులభంగా తిప్పుతూ, తానే నడుపుకొంటూ, వేదిక పైకి సులభంగా వెళ్ళారు. ఆయన మెడిటేషన్ హాల్‌లోకి వెళ్ళగానే, అభ్యాసీలందరూ హర్షధ్వానాలతో చప్పట్లు కొడుతూ హృదయపూర్వకమైన ప్రేమ, ఆనందాలతో, తమ ప్రియతములైన ఆయనను ఆహ్వానించారు. మాస్టర్‌గారు ఒక గంటా ఐదు నిముషాలపాటు సాగిన సత్సంగ్ నిర్వహించారు. దీపావళి రోజున తమ ఆరోగ్యం బాగా లేకున్నా, ఆయన సత్సంగ్ నిర్వహించారు. అక్కడ ఉన్న అభ్యాసీలందరినీ వచ్చి కలవడానికి ఆయన వినియోగించింది కేవలం తమ ఎనలేని సంకల్ప శక్తే. ఆయన పెద్ద సంఖ్యలో వచ్చిన తన శ్రేయోభిలాషులైన అభ్యాసీలందరినీ కలిసారు. అయిదు నిమిషాల్లో 50 మందికి పైగా అభ్యాసీలను కలిసిన తరువాత, "నేను అలసి పోయాను, నాకు విశ్రాంతి కావాలి, ఇకపై నన్ను చూడవచ్చిన వాళ్ళను పంపవద్దు" అని అన్నారు. మధ్యాహ్న సమయంలో మళ్ళీ ఒక అభ్యాసీల బృందాన్ని ఆయన కలిసారు.

దక్షిణ పూర్వ ఆసియా నుండి వచ్చిన దాదాపు 30 మంది ప్రిసెప్టర్లతో ఆయన సమావేశమయ్యారు. వారికి ఒక సిట్టింగ్ ఇచ్చి, ప్రిఫెక్ట్‌ల పని గురించీ, అసలైన పని గురించీ అత్యంత ప్రభావవంతంగా మాట్లాడారు. మనం చేయాల్సిన పనిని తీవ్రదృష్టితో చేస్తూ, లోతుగా వెళ్తే, అన్ని విషయాలు వికసితమౌతాయి, మన పని ద్వారా మనం ఏం

సేర్చుకుంటామో, ఏ లాభం పొందుతామో అత్యంత ఆస్చర్యకరం అని అన్నారు. సిట్టింగ్ మొదలు పెట్టటం, ముగించడం అన్న విషయం గురించి చెప్తూ, " మనం కేవలం ఒక పనిని మొదలు పెట్టగలం. ముగించడం ఆయన(బాబూజీ) పని." అన్నారు

ఒక రాత్రి, సినిమా చూసిన తరువాత, మాస్టర్ 'మోర్ – కళి' – పెరుగు అన్నం తీసుకొన్నారు. ఆయన పెరుగన్నాన్ని అందరికీ పంచి, "ఇది నా ఆరోగ్యం కుదుటపడుతోందన్న దానికి నిదర్శనం" అని అన్నారు. వారి ఆరోగ్యం మెరుగవుతూ ఉండడంతో, సోదరులు సంస్కృత కణ్ణన్ ఆదివారాలు చేసే గీతా ప్రసంగాలు తిరిగి మొదలయ్యాయి. సెలాఖరుకి, మాస్టర్‌గారు తనంతట తాను కదలి పెళ్ళడం ఎక్కువయ్యింది. ఆయన క్రమం తప్పకుండా బయటకు వచ్చి ఎండలో కూర్చుని, చాలా మంది అభ్యాసీలను కలవగలిగారు. ఒక చర్చలో మాస్టరుగారు, మెడిటేషన్ హాల్ వేదికకై చేయాలనుకొన్న మార్పుల చిత్రాలను చూసారు. అక్కడున్న అందరి ఆభిప్రాయాలనూ ప్రత్యేకంగా తీసుకుంటూ, "ఇక్కడ మనోమేధన చేస్తున్నాం మనం" అని అన్నారు. చివరకు, అందరి అభిప్రాయాలనూ విన్న తరువాత, ఆ వేదిక రూపకల్పన పనిని ఎలా ముందుకు తీసుకు వెళ్ళాలన్న దానికి కావల్సిన సూచనలు నిర్దేశించారు.

మాస్టర్‌గారి ఆరోగ్యం మెరుగుపడుతున్నది అనడానికి ఇంకొక తార్కాణం, ఆయన తన చేతి కఱ్ఱతో నడుస్తూ బయటకు రావడం. "మాస్టర్, ఈ రోజు నేను ఎంతో సంతోషంగా ఉన్నాను, శ్రమ ఫలించింది" అని ఫిజియోథెరపిస్ట్ అన్నప్పుడు, "నీ శ్రమవల్లనే ఇది సాధ్యపడింది . ధన్యవాదాలు" అని మాస్టర్ అన్నారు.

## డిసెంబర్ 2012

డిసెంబర్ నెలలో మాస్టర్‌గారి ఆరోగ్యం మరింత మెరుగుపడింది. వారు ఒక ఆదివారంరోజున, గోల్ఫ్ కార్ట్‌లో మెడిటేషన్ హాల్‌కు వచ్చి, వేదిక పైకి నడచి పెళ్ళారు. వారి దీర్ఘ అస్వస్థత తరువాత ఆయన మెడిటేషన్ హాల్‌కు ఇలా రావడం ఇదే మొదటి సారి. డిసెంబర్ మొదటి వారంలో ఆగకుండా వర్షాలు కురిసాయి – మాస్టర్‌గారు కార్లో పెళ్ళడానికి ప్రయత్నం చేయాలనుకొన్నారు. వారి సాయంత్రపు ఫిజియోథెరపీలో భాగంగా, ఆయన తన రూమ్ నుండి ప్రవేశ ద్వారం వరకూ తనంతట తానే నడచి వచ్చి కార్లో ఎక్కి బయట ఒక చుట్టు తిరిగారు. వారు శారీరకంగా కోలుకున్నారని అనడానికి ఒక మంచి చిహ్నం.

ఒక రోజు సాయంత్రం, మాస్టర్ "ది రివిలేషన్ ఆఫ్ ది పిరమిడ్స్" అన్న డాక్యుమెంటరీ చలన చిత్రాన్ని చూసారు. అది గొప్ప పిరమిడ్‌లు, ప్రాచీన కట్టడాల గురించి ఎన్నో విషయాల సమాచారాన్ని తెలిపే చిత్రకార్యక్రమం. అప్పుడు జరిగిన పెద్ద చర్చలో, మాస్టర్‌గారు మార్పు అన్నది ఎందుకు ముఖ్యమైనది, విశ్వ సంబంధమైన పనులు,తదితర విషయాల గురించి ప్రస్తావించారు. సహజ విపత్తులు సంభవించినప్పుడు మనం ఏం చేయాలన్న ప్రశ్నకు, "ఆ సమయంలో ధ్యానస్థితిలో ఉండడం ఉత్తమమైన స్థితి, ఎంతటి ఘోర ప్రమాదం వచ్చినా ఎదుర్కోవడానికి మనం సంసిద్ధులుగా ఉంటాం అప్పుడు." అని మాస్టర్ అన్నారు.

ప్రిఫెక్ట్‌గా కావడానికి వచ్చిన ఇద్దరు అభ్యాసీలు రాగా, వారిని ఆయనకు పరిచయం చేసినప్పుడు, మాస్టర్ సరదాగా మాట్లాడుతూ, "నేను ఇక ఆరోగ్యంగా ఉన్నాను కాబట్టి, ఈ పని మళ్ళీ వెనక్కి తీసేసుకోవాలి" అన్నారు. మాస్టర్‌గారు అస్వస్థులైనప్పటి నుండి, సోదరులు కమలేష్ ప్రిఫెక్ట్‌లను తయారు చేస్తూ ఉన్నారు.

## గాయత్రి కి పునరాగమనం

దాదాపు అయిదున్నర నెలల తర్వాతమాస్టరుగారు గాయత్రికి తిరి పెళ్ళారు. ఆయన ఇల్లు చేరాక, తన రోజువారీ పనులైన సిట్టింగ్స్, పాలనా సంబంధిత పనులూ, ఆయన్ను చూడడానికి వచ్చినవారిని ఆహ్వానిస్తూ, ఇష్ఠాగోష్ఠి చర్చలు జరపడం తిరిగి ప్రారంభించారు. మధ్యాహ్న భోజనం తరువాత దాదాపు ఒక గంట డైనింగ్ టేబుల్ వద్దే కూర్చుని మాట్లాడేవారు. తనకు తీవ్ర అనారోగ్యంగా ఉన్నప్పుడు జరిగిన విషయాల్లో చాలామటుకు ఆయనకు గుర్తు లేవు. ఏమేం జరిగిందో అభ్యాసీలు ఆయనకు చెప్పినప్పుడు, ఆయన ఆశ్చర్యం వ్యక్తపరచారు.

ఒక ఇష్ఠాగోష్ఠి చర్చ సమయంలో, అసూయ గురించి చెపుతూ, వారికి బాబూజీగారితో ఉన్న సఖ్యతను చూసి చాలామంది తానంటే ఈర్ష్యపడేవారని అన్నారు. మరి ఈర్ష్య మంచిదా అని ఒక సోదరుడు అడిగినప్పుడు; "నేను బాబూజీ మహరాజ్‌ను ఈ ప్రశ్న అడిగాను. ఆయన 'లేదు, ఈర్ష్య, అసూయ ఉండడం మంచిది కాదు.'" అని చెప్పారని అన్నారు. ఇంకా చెపుతూ, "అసూయ దేనితోనూ పోల్చదగని పాపం. అసూయతో ఉన్నవారికి ఇవ్వదగిన సలహా ఏదీ లేదు. ప్రాథమికంగా, అసూయ అంటే, మీరు, మాస్టర్‌గారు ఇంకొకరికి ఇచ్చినది మీకు ఇవ్వడానికి వారిలోని క్షమతను గురించి ప్రశ్నించడమే." అన్నారు.





## డా॥ ఐచాక్ అడీజే గారి సందర్శన

సోదరులు ఐచాక్ అడీజే డిసెంబర్ 14 నుండి 16 వరకూ మూడు రోజుల పాటు జి.యస్.టి కార్యక్రమాన్ని నిర్వహించడానికి వచ్చి ఉన్నారు. ఒక రోజు సో॥ ఐచాక్ అడీజే, మానవ జాతి భవిష్యత్తు గురించి అడిగినప్పుడు, మాస్టర్‌గారు, దానికి ఏమీ కష్టం లేదనీ బాగుంటుందనీ అన్నారు. సో॥ ఐచాక్ పట్టు పట్టి అణుప్రమాదాలు, విధ్వంసాల గురించి అడగడంతో, "అది విధ్వంసం కాదు. ప్రగతిని సాధించడానికి ఉన్న అడ్డంకులను తొలగించడం." అని మాస్టర్ అన్నారు. తరవాత చర్చ, భగవంతుడు, మాస్టర్; ఎవరిని నమ్మాలి అన్న విషయం పైపు మళ్ళింది. మాస్టర్‌గారు, "నేను నా మాస్టర్ అయిన బాబూజీ మహరాజ్ గారిని నమ్ముతానే తప్ప భగవంతుడిని కాదు. సహజమార్గం ప్రకారం, భగవంతుడికి మనస్సు లేదు, ఆయన ఈ విశ్వాన్ని సృష్టించాడు. ఆ సృష్టి చేసిన తరవాత, ఆయన పాత్ర ఏమీ లేదు" అన్నారు. తరవాత ఇంకా చెపుతూ, "విధిగతులను నిర్దేశించేవారు తమకు తామే పని చేయలేరు. వారికి ఈ భూమిపైన ఒక మాస్టర్ లాంటి మాధ్యమం అవసరం. వారు ఈ మాధ్యమాలద్వారా విధిగతుల నిర్దేశం చేస్తారు." అన్నారు. తరవాత, సో॥ ఐచాక్, "ప్రేమలో భయం ఎందుకు ఉంటుంది?" అని అడిగారు. దానికి మాస్టర్, "కేవలం మనం ఇవ్వలేక పోవడమే దీనికి కారణం. ఇవ్వండి; ఇస్తూనే ఉంటే భయం తొలగిపోతుంది." అన్నారు. ఇంకా చెప్తూ, "మీరు ఇచ్చినప్పుడు, మీకు ఇంకింత ఇవ్వబడుతుంది, మీరు మరింతగా ఇవ్వడానికి. దీనికి నేను హామీ ఇస్తాను." అన్నారు.

డిసెంబర్ 16, ఆదివారంనాడు, మాస్టర్‌గారు తమ ఇంటి దగ్గర వేచి ఉన్న జార్ఖండ్ నుండి వచ్చిన అభ్యాసీలను కలిసారు. ఆ తర్వాత ఆశ్రమంలో సత్సంగ్ నిర్వహించి, కార్యకర్తలకోసం డా॥ ఐచాక్ అడీజే గారు నిర్వహిస్తున్న కార్యక్రమంలో హాజరయ్యారు.

ప్రిఫెక్ట్‌ల పని గురించి మాట్లాడుతూ, వారు తమకు అప్పగించబడిన అభ్యాసీల ఆధ్యాత్మిక యాత్రను పర్యవేక్షించే ప్రత్యేక బాధ్యత ఉన్నవారని అన్నారు. "అభ్యాసీలను అపదలనుండి కాపాడడానికి ఎటువంటి కష్టాన్నైనా ఎదుర్కోవడానికి సంసిద్ధులై ఉండాలి." అని మాస్టర్ అన్నారు

డిసెంబర్ 23, ఆదివారంనాడు, మాస్టర్, 'గాయత్రి' వద్ద ఎనిమిది వివాహాలు చేసారు. క్రిస్మస్ రోజున, ఆశ్రమంలో సత్సంగ్ నిర్వహించి, అభ్యాసీలందరినీ ఆశ్చర్యచకితులను చేసారు. సత్సంగ్ తర్వాత, ఆయన సాధారణంగ చేసే తనిఖీలను చేస్తూ, కాటేజ్ నవీకరణ పనులను చూసిన తరవాత, ఆడిటోరియంకు వెళ్ళారు. క్రిస్టియన్‌లైన దేశ విదేశాలకు చెందిన చాలా మంది అభ్యాసీలను ఆయన ఆహ్వానించి, వారికి కానుకలను ఇచ్చారు.

డిసెంబర్ 29, శనివారంనాడు, కుండపోతగా వర్షం ఉన్నా, ఆ వాతావరణాన్ని లెక్కచేయకుండా ఆశ్రమానికి వచ్చి, ఒక గంట పాటు సత్సంగ్ నిర్వహించి, వెంటనే 'గాయత్రి' కి తిరిగి వెళ్ళిపోయారు. ఆ రోజు సాయంత్రం 'గాయత్రి' లో సిట్టింగ్ తరవాత, కొంత మంది అభ్యాసీలు ఆయనకు ఇచ్చిన కానుకలను స్వీకరించారు. సోదరి అల్ల, సోదరుడు ఇగోర్ ఒక పెద్ద ఫోటోను తెచ్చారు – ప్రపంచంలో రెండవ పెద్ద వృక్షపు చిత్రమది. కాలిఫోర్నియాలో ఉన్న ఆ సెకొయా వృక్షం గురించి మాస్టరుగారికి వివరిస్తూ, ఆ వృక్షం వయస్సు పెరుగుతున్న కొద్దీ దృఢంగా తయారు అవుతోందనీ, మాస్టరుగారు కూడా అలాగే దృడంగా పెరగాలని కోరుతున్నామని అన్నారు. వారు తెచ్చిన శీతాకాలపు దుస్తులను మాస్టర్‌కు ఇస్తూ, ఆయన బలంగా తయారవుతున్నారు కాబట్టి, రష్యాకు, సత్కోల్ ప్రయాణాలు చేసేప్పుడు ఆయనకు ఆ దుస్తులు అవసరమనీ అన్నారు. మాస్టర్ నవ్వుతూ, ఆ కానుకలను ప్రేమ, అనుగ్రహంతో స్వీకరించారు.

డిసెంబర్ 31వ తేదీనాటి రాత్రి నిద్రాసమయానికి ముందు, ఒక అభ్యాసీ మాస్టర్‌తో "మాస్టర్, ఈ సంవత్సరంలో మాకు లభించిన అతి గొప్ప వరం, మీరు ఎదుర్కొన్న తీవ్ర అనారోగ్య పరిస్థితుల నుండి మీరు తిరిగి ఆరోగ్యవంతులై మాదగ్గరికి రావడం" అన్నదానికి బదులుగా, ఆయన, "మీరందరూ నా చెంత ఉండడం నాకు దొరికిన గొప్ప కానుక" అని అన్నారు. అది అందరి హృదయాలనూ కదలించివేసిన ఒక భావోద్వేగ స్థితి, కొంత సేపు అందరూ నిశ్శబ్దంలో ఉండిపోయారు. మాస్టర్‌గారు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి నిద్రకు ఉపక్రమించారు.





## మణపాక్కంలో జరిగిన సెమినార్లు

### అక్టోబర్ 16 –21, 2012

గోరఖ్‌పూర్ నుండి దాదాపు 250 మంది అభ్యాసీలు; పంజాబ్, హర్యానా, చండీఘడ్‌ల నుండి దాదాపు 400 మంది అభ్యాసీలు సెమినార్‌కు హాజరయ్యారు.

### అక్టోబర్ 23 – 28, 2012

నోయిడా మరియు ఫైజాబాద్, ఫరీదాబాద్, అలీఘర్, రాంపూర్, చిక్‌లీ లాంటి సెంటర్ల నుండి దాదాపు 200 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సత్సంగ్, గ్రూప్ డిస్కషన్స్, సమావేశాలు, సిట్టింగ్‌లలో మొత్తముమీద 500 మంది అభ్యాసీలు పాల్గొన్నారు.

### అక్టోబర్ 30 – నవంబర్ 4, 2012

బెంగూళూరు నుండి దాదాపు 1300 మంది అభ్యాసీలు సెమినార్‌లో పాల్గొన్నారు. మొదటి రోజు సో॥ కమలేష్ పటేల్ ఉపన్యసించారు. తరువాతి రోజులు ఉపన్యాసాలు, సాయంత్రము పూట్ల DVD వీడియోలు ప్రదర్శించారు. ప్రిసెప్టర్స్‌కి ప్రత్యేక సమవేశాలు నిర్వహించారు.

విరుధునగర్, అలువా మరియు ఇతర సబ్ సెంటర్ల అభ్యాసీలు నాగ్‌పూర్ మరియు బరేలీ సెంటర్ అభ్యాసీలతో కలిసి సెమినార్లో పాల్గొన్నారు. నాగ్‌పూర్ నుండి వచ్చిన పిల్లల సమూహము ఆశ్రమాన్ని ఉల్లాసభరితముగా చేశారు. ఈ వారము దాదాపు 500 మంది మంది అభ్యాసీలు సెమినార్‌కు వచ్చారు.

### నవంబర్ 12 – 18, 2012

దీపావళి సందర్భముగా ఈ వారము జరిగిన సెమినార్‌కు గుజరాత్ నుండి 1200 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. మాస్టర్‌గారి ఆరోగ్యము బాగుండటముతో వారు మంగళవారము, బుధవారము ఆశ్రమానికి వచ్చి సత్సంగ్ నిర్వహించారు. వారు పిల్లలను, అభ్యాసీలను కలిశారు. ప్రతిఒక్కరూ వారి ఉనికిని అనుభూతి చెందారు.

### నవంబర్ 20 – 25, 2012

ఆంధ్రప్రదేశ్‌లోని కరీంనగర్ జిల్లా మరియు తిరుపతి సెంటర్లతో పాటు గోదావరిఖని (పెద్దపల్లి, జమ్మికుంట, మంచిర్యాలా, జైపురం, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి, గోలేటి, అసీఫాబాద్, సిర్పూర్ తదితర సెంటర్లు), బళ్ళారి, కంప్లీకొట్టాళ్, మరియు గంగావతి సెంటర్ల నుండి దాదాపు 700 మంది అభ్యాసీలు సెమినార్లో పాల్గొన్నారు.

### నవంబర్ 27 - డిసెంబర్ 2, 2012

సింగపూర్, మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ మరియు జపాన్‌ల నుండి దాదాపు 150 మంది అభ్యాసీలు పాల్గొన్నారు.

ఈ సెమినార్ చక్కగా నిరహింపబడాలని, సఫలము కావాలని మాస్టర్‌గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మాస్టర్ ప్రిసెప్టర్స్‌ని సో॥ మాధవ ఇంటికి ఆహ్వానించి వారికి ఒక సుధీర్ఘమైన ఉపన్యాసాన్ని ఇచ్చి, సిట్టింగ్ ఇచ్చారు. చిట్ట చివరిగా ఆదివారము నాడు మాస్టర్ తన గోల్ఫ్ కార్ట్‌లో ఆశ్రమానికి వచ్చి ఉదయపు సత్సంగ్ నిర్వహించారు.

### డిసెంబరు 4 – 9, 2012

ఆగ్రా మరియు ఇతర దగ్గర సెంటర్ల నుండి, రాయ్‌బరేలీ, చద్రాపూర్, ఫతేపూర్, ఏతా సెంటర్లతో కలిపి పెద్ద సంఖ్యలో 750 మంది అభ్యాసీలు వచ్చారు. మాస్టర్‌గారు గాయత్రీలో ఉన్నారు, విశ్రాంతి తీసుకొని కోలుకోవడానికి వారు గాయత్రీలో ఉన్నారు. సెమినార్ యథావిధంగా జరిగింది, సో॥ కృష్ణ చురుకుగా సత్సంగులు సమావేశాలలో పాల్గొన్నారు.

### డిసెంబరు 11 – 16, 2012

బీహార్ మరియు జార్ఖాండ్‌ల నుండి పెద్ద సంఖ్యలో దాదాపు 750 మంది ఎంతో శ్రమకోర్చి మనపాక్కానికి వచ్చారు. మాస్టర్‌గారు వీలైనంత మందిని గాయత్రి వద్ద కలిశారు, ఆదివారము ఆశ్రమానికి వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. డిసెంబర్ 16న ఉదయము సత్సంగాన్ని నిర్వహించారు.

### డిసెంబరు 18 – 23, 2012

అమలాపురము, గుంటూరు మరియు కడప సెంటర్ల నుండి మొత్తము 600 మంది, కర్ణాటకలోని రాయచూరు నుండి 25 మంది సెమినార్లో పాల్గొన్నారు. సాధారణముగా జరిగే సత్సంగ్‌లతో పాటు; స్వచ్ఛత, సంస్కారాలు, గురువర్యుల పాత్ర మరియు మతము – ఆధ్యాత్మికత లాంటి అనేక అంశాలపై ఉపన్యాసాలు, ప్రిసెప్టర్ల సమావేశాలు జరిగాయి. డిసెంబర్ 23 ఆదివారము సో॥ కమలేష్ పటేల్ సత్సంగ్ నిర్వహించారు, అదే రోజు మాస్టర్‌గారు గాయత్రిలో 8 వివాహాలు జరిపారు.

### డిసెంబరు 25 – 30, 2012

తమిళములో నిర్వహించిన సాధనకు పునాది అనే రెండు రోజుల సమావేశములో, శ్రీలంక నుండి వచ్చిన నలభై మంది అభ్యాసీలు పాల్గొనడము ఈ వారపు సెమినార్‌లో ప్రధానముగా చెప్పుకోవలసిన విషయము. క్రిష్టమస్ రోజున మరియు ఆదివారము, దూరము నుండి వచ్చిన అభ్యాసీలను కలవాడానికై మాస్టర్‌గారు ఆశ్రమానికి రావడము ప్రధానాంశము. జమ్మూ కాశ్మీర్ నుండి వచ్చిన 80 మంది మరియు మొదటిసారిగా వచ్చిన అభ్యాసీలు మాస్టర్‌ని కలవగలిగారు. వీరే కాకుండా ఉత్తర ప్రదేశ్‌లోని చాలా సెంటర్ల నుండి, మహారాష్ట్ర, రాజస్థాన్ మరియు హిమాచల్ ప్రదేశ్‌ల నుండి మొత్తంగా 950 మంది అభ్యాసీలు వచ్చారు.

## యువతకు మేలుకొలుపు

ముంబాయిలోని పాస్వేల్ ఆశ్రమములో అక్టోబర్ 6న దాదాపు 40 మంది ఔత్సాహికులకు సో॥ మోహన్‌దాస్ హెగ్డే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాస్టర్, మిషన్, మెథడ్‌లను అర్థము చేసుకోవడము, యువత ఉత్సాహముగా మిషన్ కార్యక్రమాలలో పాల్గొనేలా ఉత్సాహపరచడము, ఏకత్వ అనుభూతిని పెంపొందించుకోవడము ఈ కార్యక్రమ లక్ష్యాలు.



సాధన అంశములో ప్రధానముగా సాధన పట్ల మన వైఖరి, ఆధ్యాత్మికతతో కూడిన భౌతిక జీవనము ఎలా జీవించాలి అనే అంశాలపై చర్చించారు. సాధన యొక్క భావము అనే ఈ అంశము ప్రస్తుతములో జీవించడము యొక్క ప్రాధాన్యన్ని సూచించింది. వాలంటీర్ల గుణాలు విపులీకరించారు. శరణాగతి, ఓర్పు, సహనము మరియు విధేయత వాలంటీర్ పనికి ఉపయుక్తమైన వైఖరులు. మాస్టర్‌ని ఆదర్శముగా తీసుకోవడము అనే అంశము ఔత్సాహికులను మాస్టర్ అంటే ఏమిటో అర్థము చేసుకోవడానికి చైతన్య పరిచింది. ఆధ్యాత్మిక శ్రేయస్సుకు సౌశీల్యత మూలము అనే అంశము నైతిక విలువలు ఆధ్యాత్మికతకు పునాది అని వివరించింది. సహజమార్గ దశాదేశాల ప్రాముఖ్యతను వివరిస్తూ జరిపిన ఆచరణాత్మక సెషన్‌తో వర్క్‌షాప్ ముగిసింది. అభ్యాసీలకు త్రీ Mల పై మంచి పట్టు దొరికినట్లు అనిపించింది.

### సహజమార్గ యూత్ క్లబ్, తిరుప్పూర్

తిరుప్పూర్‌లో యువ అభ్యాసీలు ధ్యానమందిరములో అప్పుడప్పుడూ కలుస్తూ వాలంటీర్ వర్క్ పట్ల తమ ఆలోచనల్ని, అభిప్రాయాల్ని పంచుకునేవారు. మాస్టర్‌గారి అనుమతితో అక్టోబర్ 29న 'సహజమార్గ యూత్ క్లబ్' ఏర్పడింది. క్రీడా కార్యక్రమాలను కూడా ఇందులో చేర్చారు. నవంబర్ 4న కాంగేయము వద్ద ప్రారంభ సెమినార్ జరిగింది. సో॥ N ప్రకాశ్ ప్రారంభోపన్యాసము చేశారు. సో॥ S S రామక్రిష్ణన్, సో॥ రవి సుబ్బియన్ మరియు సోదరి ఎజిళరసి, వారి స్మరణలో సేవ చేయమని యువతను ప్రోత్సహించారు.

నవంబర్ 11 నుండి 13 వరకు నాట్రాంపల్లి ఆశ్రమములో ఆధ్యాత్మిక సమావేశానికి, వాలంటీర్ వర్క్‌కి క్లబ్బు నుండి 25 మంది వచ్చారు. క్లీనింగ్ పనితో పాటు, పుస్తక పఠనము, గ్రూప్ డిస్కషన్స్, ప్రశ్నోత్తరాలు, మాస్టర్ DVDల ప్రదర్శనలు, సత్సంగ్‌లు ఇంకా ఎన్నిక చేసిన అంశాలపై ఉపన్యాసాలు జరిగాయి. కార్యక్రమము ఆనందముగా ఉత్సాహముగా ముగిసింది.

### వడోదరా యువకులకు 'సహనము' అనే అంశము పై వర్క్‌షాప్

డిసెంబర్ 16న సోదరి ఎలిజబెత్ డెన్‌లీ బరోడా, ఆనంద్ మరియు నదియాద్ సెంటర్ల యువకులతో సహనము అనే అంశముపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ అంశము సాధనకు పునాది అనే శిక్షణలో భాగము. మాట్లాడటము, శ్రద్ధగా వినటము అనే వాటితో ప్రారంభించి, సోదరి ఎలిజబెత్‌తో పాటు ఐదు మంది శిక్షకులు ఓర్పు, సహనము అంశాలపై రెండు గంటల కార్యక్రమాన్ని నిర్వహించారు. హృదయముతో వినడము, మాట్లాడటము అనే వాటి గురించి మాస్టర్‌గారి ఉపన్యాసాల సారాంశాన్ని చదివారు. అరవై మంది అభ్యాసీలను గ్రూపులుగా విభజించి, ఒక్కో గ్రూపుకి మార్గనిర్దేశానికి ఒక ఫెసిలిటేటర్‌ని కేటాయించారు.

తరువాత అభ్యాసీలను ఇద్దరు ఉండే జట్లుగా విభజించగా, వారు ఎప్పుడు అసహనానికి గురయ్యేది, ఇతరులతో ఇది వారి బంధాన్ని ఎలా ప్రభావితము చేసింది లాంటి అనుభవాలను పరస్పరము పంచుకున్నారు. ఒక అభ్యాసి మౌనముగా అసహనాన్ని ప్రదర్శించడము ఎలా అనే ఆలోచనను పంచుకున్నారు. ఇందులో భాగముగా అసహనాన్ని మాటలతో వ్యతిరేకతను చూపకుండా శరీర భావాలతో చూపటము ఒక విధానము. పాల్గొన్న వారందరికీ కొన్ని వివరణలు ఇచ్చి వాటిపై తమ ఆలోచనలను తెలుపమన్నారు. మొత్తము మీద ఈ కార్యక్రమము పాల్గొన్నవారికి లీనమయ్యేలా, ఉపయుక్తమైనదిగా ఉంది.



## ప్రిసెప్టర్ల సమావేశాలు



నవంబర్ 24న ఢిల్లీలో జరిగిన సమావేశానికి 80 మంది ప్రిసెప్టర్లు పాల్గొన్నారు. సో॥ కమలేష్ పటేల్ మనపాక్కము నుండి వీడియో ద్వారా ప్రారంభ ఉపన్యాసాన్ని ఇచ్చారు. వారు ఆధ్యాత్మిక జీవితానికి సంభంధించి మార్పుతో ముందుకు వెళ్ళడము, అంతరంగిక స్థితిని నిలుపుకోవడము, సునిశితత్వము, అణుకువ, శరణాగతి, సిట్టింగ్ ఇవ్వడానికి ముందు మన స్థితిని మనము గమనించడము వంటి అంశాలను స్పృశించారు. ZIC సో॥ సత్య మండల్ మార్పును అంగీకరించవలసిన ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. అందరినీ ఐదు గ్రూపులుగా విభజించి ఒక్కో గ్రూపుకి ఒక అంశాన్ని చర్చించడానికి ఇచ్చారు. వచ్చే సమావేశములో గ్రూప్ లీడర్స్ వారి ప్రణాళికను సమర్పిస్తారు. ఢిల్లీ CIC సో॥ సుధీర్ మార్వా బురారి లోని నేషనల్ ఆశ్రమ స్థల సముదాయము, జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు.

### జైపూర్, రాజస్థాన్



అక్టోబర్ 21, 22న జైపూర్ జోనల్ ఆశ్రమములో ప్రిసెప్టర్ల సమావేశము జరిగింది. సౌశీల్య నిర్మాణము, క్రమబద్ధీకరించడానికి మరియు ప్రిసెప్టర్లు ఉపయుక్తముగా పని చేయడానికి సబ్ జోనల్ జట్లను ఏర్పరచడము, యువకులకు శిక్షణ, కొత్త ప్రిసెప్టర్లను ఎంపిక చేయడానికి ఒక ప్రక్రియను తయారు చేయడము... ఈ సమావేశ ఉద్దేశాలు. భౌగోళికపరంగా సబ్ జోన్లగా విభజించి కో–ఆర్డినేటర్లని నియమించారు. చర్చల తరువాత కో–ఆర్డినేటర్లు వారి ప్రణాళికను సమర్పించారు. రెండవ రోజు కొత్త ప్రిసెప్టర్లను గుర్తించడము, వారికి సరైన శిక్షణ ఇవ్వవలసిన ఆవశ్యకతను వివరించారు. పాల్గొన్న వారందరూ సంతృప్తిగా, తాజాగా ఉన్న అనుభూతిని చెందారు.

### కర్ణాటక

కర్ణాటకలోని సౌత్ జోన్ సెంటర్లకు డిసెంబర్ 8,9న ప్రిసెప్టర్ల యాత్రా వారము నిర్వహించారు. 27 మంది ప్రిసెప్టర్లు 24 సెంటర్లను



సందర్శించారు. 24 హోమ్ గాదరింగ్స్, ఏడు సెంటర్లలో పూర్ణదిన కార్యక్రమాలు మరియు ఆరు సెంటర్లలో ఈ వారాంతము అర్ధదిన కార్యక్రమాలు జరిగాయి. 'మిషన్ సాహిత్యాన్ని చదవవలసిన ప్రాముఖ్యత' నేపథ్యముగా ఈ కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమము వ్యక్తిగత సిట్టింగులు, సాధనలో మౌలికాంశాలు అనే అంశముతో సాయంత్రపు హోమ్ గాదరింగ్స్‌తో ప్రారంభమైంది. ఆదివారము సత్సంగ్‌తో ప్రారంభించి తరువాత గ్రూప్ డిస్కషన్స్ జరిపారు. సో॥ కమలేష్ పటేల్ చదవమని సూచించిన మిషన్ యొక్క తొమ్మిది పుస్తకాల ప్రాముఖ్యతను నొక్కి వక్కాణించారు.

### ఉత్తర కర్ణాటకలో ప్రిసెప్టర్ల సందర్శన

డిసెంబర్ 8, 9న బెంగుళూరు నుండి ప్రిసెప్టర్లు సో॥ S నాగరాజ, సో॥ B G ప్రసన్న క్రిష్ణ మరియు సో॥ గిరీష్ తోట్నూర్ పబ్లికేషన్ వాలంటీర్స్‌తో కలిసి ఉత్తర కర్ణాటకాలోని వివిధ సెంటర్లను సందర్శించి అక్కడ ఉపన్యాసాలు, సత్సంగులు నిర్వహించారు. డిసెంబర్ 8 న సెదామ్, శోరాపూర్, యాద్‌గిర్, గోగి, హోమ్నాబాద్, బాల్కి మరియు బీదర్ సెంటర్లలో నిర్వహించిన పూర్ణదిన కార్యక్రమములో ZIC సో॥ రాజు కళంపుర్కార్ మరియు స్థానిక ప్రిసెప్టర్లు కూడా పాల్గొన్నారు.

గుల్బర్గా వేదికగా ఆదివారము డిసెంబర్ 9న 270 మంది అభ్యాసీలు ఉత్తర కర్ణాటకలోని ప్రిసెప్టర్లందరూ సమావేశమయ్యారు. 'హృదయముతో సేవ' అనే అంశముపై ఉపన్యాసము తరువాత, అదే అంశముపై పానెల్ డిస్కషన్, ప్రిసెప్టర్ల సమావేశము మరియు ప్రశ్నోత్తరాలు జరిగాయి. సో॥ నాగరాజ, సో॥ ప్రసన్న క్రిష్ణ మరియు సో॥ గిరీష్‌లు ఆ రోజు సాయంత్రము ఒపెన్ హౌస్ నిర్వహించారు. విచ్చేసిన ముప్పై మంది అతిథులలో పది మంది అభ్యాసము ప్రారంభించారు.



## జాయింట్ సెక్రటరీ అస్సాం సందర్శన



ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ యొక్క అస్సాం ఆయిల్ కార్పొరేషన్ వారి ఆహ్వానముపై జాయింట్ సెక్రటరీ సో॥ A.P దొరై దిగ్బోయికి విచ్చేసి 'జాగురుకత వారోత్సవము 2012' లో పాల్గొన్నారు. బుధవారము కావడముతో నలభై మంది స్థానిక అభ్యాసీలతో ఒక గంట సేపు, సహజమార్గ సాధనలో వివిధ అంశాలపై అభ్యాసీలు మాట్లాడే కార్యక్రమాన్ని జరిపారు. సో॥ దొరైగారి తిరుగు ప్రయాణములో తిన్సుకియా ఆశ్రమములో నవంబర్ 4 ఆదివారము సత్సంగ్ తరువాత ఇదే కార్యక్రమాన్ని రెండు గంటలపాటు మళ్ళీ నిర్వహించారు. అభ్యాసీలు ఈ కార్యక్రమాన్ని మెచ్చుకున్నారు, ప్రిసెప్టర్లు ఇటువంటి ఇంటరాక్టివ్ కార్యక్రమాల్ని భవిష్యత్తులో మళ్ళీ నిర్వహిస్తామని చెప్పారు.

దిగ్బోయి సెంటర్ ప్రిసెప్టర్, IOC చీఫ్ విజిలెన్స్ మెనేజర్, సో॥ సునంద్ పాండే స్థానికి ఉన్నత పాఠశాలల్లో బహిరంగ చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. 'విద్యార్థులను లక్ష్యాలతో కాకుండా విలువలతో ఉత్తేజ పరచాలి' అనే అంశముపై దాదాపు నలభై మంది విద్యార్థులు మాట్లాడారు. చర్చా కార్యక్రమము చాలా శ్రేష్టమైనదిగా ఉంది. చివరలో సో॥ దొరై లక్ష్యాలు, అభిలాష అనే అంశాలపై మాష్టర్‌గారి భోదనలను వివరించారు. తరువాత రోజు వారు జాగురుకత వారోత్సవ వీడ్కోలు కార్యకమములో పాల్గొన్నారు. ఇందులో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బహుమతి ప్రధాన కార్యక్రమము తరువాత వారు ధ్యానము ద్వారా అంతరంగిక జాగురుకత గురించి మాట్లాడారు.

నవంబర్ మూడు మధ్యాహ్నన కొద్దిమంది అతిథులకు మెడిటేషన్ వర్క్‌షాప్ జరిగింది. ZIC సో॥ ధానీచంద్‌తో పాటు దిగ్బోయి, దగ్గర సెంటర్లైన తిన్సుకియా, డూమ్ డూమా, మార్గరీటా మరియు సిబ్‌సాగర్ నుండి అరబై మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సహజ





మార్గము గురించి మాట్లాడమని కొందరు అభ్యాసీలను అడిగారు. తరువాత సో॥ దొరైగారి వివరణాత్మక ప్రజెంటేషన్‌తో కార్యక్రమము ముగిసింది. ఏడు మంది ఔత్సాహికులు ఇంట్రడక్టరీ సిట్టింగులు తీసుకున్నారు.

దిగ్బోయిలోని ఆఫీసర్స్ క్లబ్‌లో ధ్యానము ద్వారా స్వయం వృద్ధి అనే అంశముపై ఉపన్యాసము ఇచ్చారు. యాభై మంది క్లబ్ సభ్యులు, ఆఫీసర్స్ వారి భాగస్వామ్యులతో ఇందులో పాల్గొన్నారు. సమర్థవంతమైన గురువు సహాయముతో ధ్యానము ద్వారా అంతరాత్మతో అనుసంధానము కావడము అనే అంశముపై వారిచ్చిన ఉపన్యాసాన్ని అందరూ మెచ్చుకున్నారు. ఆధ్యాత్మిక సందేశము అందరి హృదయాలను స్పృశించింది.

## AMC ఓరియెంటేషన్ ప్రోగ్రామ్: AP- నార్త్

సెప్టెంబర్ 21 నుండి 23 వరకు తూముకుంట జోనల్ ఆశ్రమములో 115 మంది ఆశ్రమ కమిటీ సభ్యులకూ మరియు AP- నార్త్ జోన్ అభ్యాసీలకు ఒక ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశ్యాలు:

- AMC సభ్యులకు AMC పరిధికి సంభందించి దిశా నిర్దేశము, వారి సెంటర్లలో వారు నిర్వర్తించే పాత్రలు, బాధ్యతల వివరణ

- AMC సమావేశాలను, వాటిలో చర్చించిన అంశాల కార్యచరణ ప్రణాళికలను క్రమముగా, పద్ధతిగా జరపాల్సిన అవసరాన్ని నొక్కివక్కాణించడము

- అన్ని వేళలా 'గైడ్‌లైన్స్ ఆఫ్ కమ్యూనికేషన్' డాక్యుమెంట్‌ను ఆచరించి ఉత్సాహముగా AMC సమావేశాలు నిర్వర్తించడము

పాత్రలు – బాధ్యతలు, ఆశ్రమాన్ని ప్రభావవంతముగా ఉపయోగించడము, ద్రవ్య నిర్వహణ, వెల్‌కమ్ డెస్క్, ఆశ్రమ నిర్వహణ, చిల్డ్రన్ సెంటర్, ఆశ్రమ కేర్‌టేకర్, వాలంటీర్స్ లాంటి విషయాలపై అనుభవజ్ఞులు మాట్లాడారు. AMC మాన్యువల్‌ని తెలుగులోకి అనువదించడానికి అందరూ సమ్మతించారు. హెడ్‌క్వార్టర్స్ నుండి వచ్చిన సో॥ శ్రీరాం గారు ద్రవ్యపరమైన నియమాలపై ప్రశ్నోత్తర కార్యక్రమాన్ని నిర్వర్తించారు.

## గోవాలో SMSF ఆశ్రమ ప్రారంభోత్సవము




డిసెంబర్ 26న మాస్టర్ వీడియో ద్వారా ప్రారంభోత్సవము చేయడముతో భారతదేశానికి పశ్చిమ తీరాన ఉన్న గోవా మిషన్ మ్యాప్‌లో నమోదైంది. డాబోలిన్ ఎయిర్‌పోర్ట్ నుండి దాదాపు 8 కి.మీ.ల దూరములో, సంకోవలే గ్రామము వద్ద 2.5 ఎకరాల స్థలాన్ని, 80 మంది అభ్యాసీలు సరిపడా ధ్యానమందిరాన్ని కలిగిన ఇంటిని ముంబయి సెంటర్‌కి చెందిన సో॥ K.D. కోసంబీగారు బహుకరించారు. సో॥ K.D.కోసంబీ, వారి పెద్ద కుమారుడు విరాజ్, సో॥ P.R.క్రిష్ణ, సో॥ సుధీర్ మార్వా మరియు సో॥ ఆదిత్య ఆర్యా ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. మాస్టర్‌గారు మాట్లాడుతూ, "బాబూజీగారు ప్రతి ఇల్లు ఆశ్రమము కావాలని అనేవారు. ఆశ్రమము మన అంతరాత్మని ప్రతిబింబించాలి" అని చెప్పారు.

ఉదయము 9 గం॥కి సో॥ P.R.క్రిష్ణ సత్సంగ్ నిర్వహించగా, 85మంది అభ్యాసీలు హాజరయ్యారు. గోవా ఆశ్రమ డెవెలప్‌మెంట్, కోఆర్డినేషన్ కమిటీ; ధ్యానమందిర పరిసర ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్యడానికి ఇప్పుడు ఉత్తేజవంతమయ్యింది.

## ఫెసిలిటేషన్ డెమాన్‌స్ట్రేషన్, లక్నో


లక్నో ఆశ్రమములో డిసెంబర్ 7 నుండి 9 వరకు ఫెసిలిటేటర్ డెమాన్‌స్ట్రేషన్ కార్యక్రమము, హిందీలో GITP నిర్వహించారు. సోదరీమణులు చ్చావి సిసోడియా, పూనమ్ బబ్బర్, నందితా మాథుర్ మరియు విమలా శిరోన్ మరియు సో॥ నీరజ్ లావానియా, జిజ్ఞేశ్ సెలత్ మరియు ఓమ్ ప్రకాశ్ కేజ్రీవాల్‌లతో కూడిన ఏడుగురు శిక్షకులతో పాటు UP ఈస్ట్, సెంట్రల్, వెస్ట్ మరియు ఉత్తరాఖండ్‌లతో కలిపి నాలుగు జోన్ల నుండి 65 మంది అభ్యాసీలు హాజరయ్యారు.

ఏడవ తేదీ, సత్సంగ్ తరువాత శిక్షకులు రెండు చిన్న ప్రదర్శనలు చేశారు. తనను తాను అంగీకరించడము, సోదరత్వముతో బంధాలు అనే అంశాలపై చాలా సెషన్స్ జరిపారు. రాత్రి భోజనము తరువాత వివిధ గ్రూపుల నుండి కొందరు ఔత్సాహికులను తరువాతి రోజు కార్యక్రమానికి ఫెసిలిటేటర్స్‌గా ఎంపిక చేశారు.


డిసెంబర్ 8న 'ధ్యానము' పై శిక్షణ, అంతరంగాన్ని ప్రతిబింబించడము మరియు గమనించడము ద్వారా సాధన గురించి తెలుసుకోవడానికి, ధ్యాన పద్ధతి యొక్క నిజమైన అర్థాన్ని స్పష్టముగా ఏర్పరుచుకోవడానికి సహకరించాయి. ఇది భావి అభ్యాసీలకు ధ్యానము గురించి స్పష్టముగా మరియు సులభ పద్ధతిలో వివరించడాన్ని తెలిపింది.

డిసెంబర్ 9న క్షాళనపై శిక్షణ ఇచ్చారు. క్షాళన యొక్క ప్రాముఖ్యతను అర్థము చేసుకోవడము, భావి అభ్యాసీలకు వివిరించగలగడము ఇందులోని ప్రధానాంశాలు.

## నూతన ప్రచురణలు






పూజ్య మాలిక్‌కే వార్తాయే
హిందీ ఈవిడి





స్లైసెస్ ఆఫ్ ఎటర్నిటీ
ఇంగ్లీషు ఫ్యాన్ ఫోల్డ్ బుక్‌లెట్

టేల్స్ ఆఫ్ వండర్
వాల్యూమ్– 3, ఇంగ్లీషు, పిల్లల పుస్తకం






నౌ ఐ యామ్ టెల్లింగ్ యూ
ఇంగ్లీషు ఈవిడి





మాస్టర్‌స్ టాక్స్ టు ప్రిఫెక్ట్స్
(2010–2012) ఇంగ్లీషు డివిడి




యూత్ ఎ టైమ్ ఆఫ్ పామిస్ అండ్ ఎఫర్ట్
ఇంగ్లీషు ఎమ్‌పి3




బికమింగ్ విజనరీస్ ఇంగ్లీషు డివిడి




హార్ట్ స్పీక్ 2010
వాల్యూమ్– 2, ఇంగ్లీషు డివిడి

## పబ్లికేషన్ వాలంటీర్స్ వర్క్‌షాప్, గుల్బర్గా, ఉత్తర కర్ణాటక

డిసెంబర్ 7,8న బెంగళూరు సెంటర్‌కి చెందిన సో॥ వెంకట్ రావ్, వారి జట్టు గుల్బర్గా ఆశ్రమములో రెండు రోజుల పబ్లికేషన్ వాలంటీర్ల వర్క్‌షాప్ నిర్వహించారు. ఉత్తర కర్ణాటక, ముంబయి మరియు హైదరాబాద్ సెంటర్ల నుండి దాదాపు యాభై మంది వాలంటీర్లు హాజరయ్యారు. పబ్లికేషన్‌కు సంబంధించిన కార్యక్రమలలో వాలంటీర్ల సంఖ్యను పెంచడము; పుస్తకాలు, ఆడియో, వీడియో, ఫోటోలు మొదలైన వాటి ద్వారా మాస్టర్‌గారి సందేశాన్ని విస్తరించడము; మరియు అభ్యాసీలలో పుస్తక పఠన అలవాటును పెంపొందించడము – ఈ కార్యక్రమ లక్ష్యాలు. ఈ శిక్షణలో భాగముగా ఉత్తేజపరిచే ఉపన్యాసాలు, గ్రూప్ డిస్కషన్స్, ఆటలు, సేల్స్ కార్యక్రమాల, సేల్స్ కౌంటర్లు ఏర్పాటు చేయడము, తరువాత అకౌంటింగ్, పుస్తకాల సేకరణ రిహార్సల్స్ జరిగాయి. ఈ రెండు రోజుల సెషన్ ఎంతో తీవ్రతతో, అందరికీ చాలా ఉపయుక్తమైనదిగా ఉజీది.

## తెలుగు అనువాద శిక్షణా కార్యక్రమము

మాస్టర్ సాహిత్యాన్ని ఇంగ్లీష్ నుండి ప్రాంతీయ భాషలోకి అనువాదము చేయడానికి, రెండు భాషల మీద పట్టు మాత్రమే కాకుండా మాస్టర్ భోదనలపై లోతైన అవగాహన ఉండాలి. ఆంధ్రాలోని వివిధ ప్రాంతాల నుండి, బెంగళూరు మరియు ఢిల్లీ నుండి వచ్చిన దాదాపు యాభై మంది అభ్యాసీలతో సెప్టెంబర్ 14 నుండి 16 వరకు తూమకుంట జోనల్ ఆశ్రమములో ఈ కార్యక్రమము జరిగింది. ప్రతి సారీ ఒకే రీతిగా, నాణ్యమైన అనువాదము; మూలానికి ప్రామాణికముగా ఉండటము ఈ కార్యక్రమ లక్ష్యాలు. సెన్స్, సింపుల్, ఫ్లో, ఫర్‌వర్ – ఈ కార్యక్రమానికి నేపథ్యము. అనగా సరియైన భావార్థముతో అనువాదము చెయ్యడము, భాషను సరళముగా ఉంచడము, ఉత్సాహముగా మరియు భాషా ప్రవాహము నిరంతరముగా ఉండేలా చూడటము.

సో॥ అనంత్, కామేశ్వర్ మరియు క్రిష్ణా రావు ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇది ఎంతో ఉత్కంఠగా ఉండి, అనువాదకులకు ప్రస్తుతమున్న అనువాద వ్యవస్థ, సూచనలపై ప్రెజెంటేషన్, ట్రాన్స్‌లిటరేషన్ సాఫ్ట్‌వేర్ మరియు అనువాదానికి వ్యవహారిక సాధన చెయ్యడము ఈ కార్యక్రమములో చెప్పుకోవలసిన ప్రధానాంశాలు.

## సాధనకు పునాది

కొత్తగా రూపొందించిన సాధనకు పునాది అనే శిక్షణా కార్యక్రమము అహ్మదాబాద్ మరియు జైపూర్‌లలో మూడు రోజులు; ఉడిపిలో పూర్ణదిన కార్యక్రమముగా నిర్వహించారు. అక్టోబర్ 12 నుండి 14 వరకు అహ్మదాబాద్‌లో జరిగిన కార్యక్రమానికి గుజరాత్, రాజస్థాన్, మధ్య ప్రదేశ్ మరియు ముంబయి సెంటర్ల నుండి 163 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము 30మంది ఫెసిలిటేటర్స్‌తో, 35మందికి పైగా వాలంటీర్లతో నిర్వహించారు. మిషన్ సాహిత్యముతో, మాస్టర్ ఆడియో వీడియో ఉపన్యాసాల సహాయముతో శిక్షణా ప్రక్రియ సహజముగా ఉంది. 15 సంవత్సరాలకు పైగా సాధన చేస్తున్న అభ్యాసీలలో కూడా ఈ కార్యక్రమము సహజమార్గము సాధన పట్ల వారి అవగాహనలో మార్పు తెచ్చింది. నిజమైన భావములో సహజమార్గ అభ్యాసీ కావడానికి ఎమి చెయ్యాలో అందరికీ తెలిసింది.

నవంబర్ 24 నుండి 26 వరకు, జైపూర్ జోనల్ ఆశ్రమములో మూడు రోజుల కార్యక్రమాన్ని హిందీ భాషలో నిర్వహించారు. రాజస్థాన్ నుండి డెబ్బై మంది అభ్యాసీలు మరియు ఆరుగురు ఫెసిలిటేటర్స్ పాల్గొన్నారు. అక్కడ జరిగిన వివిధ కార్యక్రమాలలో, వీడియో ప్రదర్శనలలో అందరూ పూర్తిగా లీనమయ్యారు. అందరికీ తమ హృదయాలు నిజంగా తెరుచుకున్న అనుభూతి కలిగింది. ఆందరూ అక్కడ నిర్వహించిన వివిధ కార్యక్రమాల్ని వాటిని నిర్వహించిన విధానాన్ని మెచ్చుకున్నారు. అక్కడ అందించిన సదుపాయాలు వాలంటీర్ల ప్రేమతో, కష్టముతో అందించినవి.

ఉడిపి వద్ద పెరంపల్లి ఆశ్రమములో డిసెంబర్ 16న దినచర్య అంశముపై శిక్షణనిచ్చారు. ఇందులో 13 మంది అభ్యాసీలు ఇద్దరు ఫెలిసిటేటర్స్ పాల్గొన్నారు. దినచర్యను ఆధ్యాత్మిక వికాసానికి, సౌశీల్య నిర్మాణానికి సధనాలుగా ఎలా వాడుకోవాలనే అంశముపై చర్చలు జరిగాయి. దినచర్యకు సంభందించి మాస్టర్ కొటేషన్స్‌తో ప్రెజెంటేషన్ ఆడియో వీడియో ప్రదర్శించారు. ఈ కార్యక్రమము కన్నడ, ఇంగ్లీష్‌లలో జరిగింది. తదుపరి నిర్వహించే 'ధ్యానము' శిక్షణా కార్యక్రమానికి మరింతమంది అభ్యాసీలను ఉత్తేజపరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది.



## ఆశ్రమాలలో జరిగిన కార్యక్రమాలు

ఆదివారము పూర్ణదిన కార్యక్రమాలు కొత్త, పాత అభ్యాసీలను కలపడానికై నిర్దేశించినవి. గ్రూప్ డిస్కషన్స్, ప్రశ్నోత్తర కార్యక్రమాలు ఔత్సాహికులకు సాధనకు సంబంధించిన అనుమానాల్ని నివృత్తి చేస్తాయి. ఈ కార్యక్రమాలు అభ్యాసీలు క్రమబద్ధముగా సాధన చేసుకోవడానికి, వారి లక్ష్యము వైపు వెళ్ళడానికి ఉత్తేజపరుస్తాయి. వివిధ సెంటర్లలో జరిగిన పూర్ణ దిన, అర్ధ రోజు కార్యక్రమాల్ని కింద ఇవ్వడమైనది.

అక్టోబర్ 2న తమిళనాడులోని అవినాషి సెంటర్లో అర్ధ రోజు కార్యక్రమము జరిగింది, ఇందులో 55 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఆధ్యాత్మికతకు సంబంధించి జాగురుకతను పెంపొందించుకోవడము, సహజమార్గ సాధనలోని మౌలికాంశాలు మరియు కొత్త అభ్యాసీలకు సహజమార్గ వివరణ ఇచ్చారు. ఔత్సాహికులను వీలైనంత నిశ్శబ్దముగా ఉండి అంతర్వాణిని వినమని ఔత్సాహికులను కోరారు.

ఆక్టోబర్ 23న కేరళలోని పయ్యన్నూర్‌లో నార్త్ మలాబార్ సబ్ జోన్‌కు చెందిన ఏడు సెంటర్ల నుండి దాదాపు 200 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. వారు విస్పర్స్ ఫ్రమ్ బ్రైటర్ వరల్డ్ నుండి కొటేషన్స్ పంచుకున్నారు.

రాజస్థాన్ లోని భిల్వారా సెంటర్ యువ అభ్యాసీలు నవంబర్ 4న పూర్ణదిన కార్యక్రమాలు నిర్వహించారు. గురువు అనే అంశము నేపథ్యముగా ఈ కార్యక్రమము జరిగింది. అభ్యాసీలు అనుభవాలను పంచుకోవడము, ఒక నాటక ప్రదర్శన జరిగింది. "సహజమార్గ్ టూవర్డ్స్ ఇన్ఫినిటీ" మాస్టర్ DVDని ప్రదర్శించారు. అభ్యాసీలందరూ యువ అభ్యాసీల ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు.

కేరళలోని అళూవ సెంటర్లో నవంబర్ 18న 200మంది అభ్యాసీలతో పూర్ణదిన కార్యక్రమము జరిగింది. సత్సంగ్‌లతో పాటు మాస్టర్ ఉపన్యాసాల వీడియోలు, ఇంటరాక్టివ్ సెషన్స్, పాటలు, పద్యాలు పాడటము ఈ కార్యక్రమ ప్రధానాంశాలు. దివ్యత్వము, రాత్రి 9 గం॥ విశ్వ ప్రార్థన లాంటి అంశాలపై వివరణలిచ్చారు.

దాదాపు 130 మంది అభ్యాసీలకు డిసెంబర్ 2న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి సెంటర్లో ఒక విభిన్నమైన పూర్ణదిన కార్యక్రమము జరిగింది. అభ్యాసీలు మల్టిపుల్ చాయిస్ ఉన్న ప్రశ్నాపత్రాన్ని పూర్తి చేశారు. ఎంపిక చేసిన ఆప్షన్స్‌కి రేటింగ్స్ ఇచ్చారు. ఈ ప్రశ్నలు సహజమార్గము, ఇతరుల పట్ల అభ్యాసీల నడవడిక, వాలంటీర్ వర్క్ మరియు ఆశ్రమాలకు సంబంధించినవి. ఈ కార్యక్రమము అభ్యాసీలకు అభివృద్ధి పట్ల వారి వైఖరిని అర్థమయ్యేలా చేసింది.

## దక్షిణ తమిళనాడులోని ఉపాధ్యాయులకు సహజమార్గాన్ని పరిచయడము చేయడము (2012)

నవంబర్ 23 నుండి డిసెంబర్ 1 వరకు దక్షిణ తమిళనాడులో సో॥ A.P దొరై అనేక ఒపెన్‌హౌస్‌లు నిర్వహించారు. మొదటి మూడు రోజులు తంజావూర్, అరియాళూర్, తిరువారూర్ మరియు పుదుకొట్టై లో; తరువాత ఆరు రోజులు తిరునెల్వేలి మరియు కన్యాకుమారి జిల్లాల్లో జరిగాయి.

ఈ ఒపెన్‌హౌస్‌లు ఉపాధ్యాయులకు ఉద్దేశించినవి, 17 పాఠశాలల్లో దాదాపు 750 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దాదాపు 200 మంది ధ్యానము ప్రారంభించడానికి సముఖత వ్యక్తము చేశారు. వారికి ప్రారంభ ప్రతులను ఇచ్చి సాధన ప్రారంభించడానికి ముందుగా సిద్ధమవ్వమన్నారు. ప్రిన్సిపల్/ హెడ్‌మాష్టర్స్‌కి ఈ కార్యక్రమానికి ముందుగా క్లుప్త సమాచారాన్ని ఇవ్వలేదన్న విషయాన్ని గమనించారు. వారికి ఉత్తరముతో పాటు రీడింగ్ మెటీరియల్‌తో ఒపెన్‌హౌస్ నిర్వహించడానికి అనుమతి తీసుకోవాలని నిర్ణయించారు.

ఒక దశాబ్దము కిందతో పోలిస్తే ప్రజలు ఇప్పుడు సహజమార్గాన్ని ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నారని సో॥ దొరై మాష్టర్‌కి చెప్పగా, దానికి వారు, అందుకే "అందరి హృదయాలు తెరుచుకుంటున్నాయి అని బాబూజీ అందుకే చెబుతున్నారు" అని అన్నారు.

ఈ ఒపెన్‌హౌస్‌లు నిర్వహించిన ప్రిసెప్టర్లకు, అభ్యాసీలకు ఇవి మరింత శిక్షణకు పునాదిగా ఉపయోగపడ్డాయి. ప్రిఫెక్ట్ సోదరులు నల్లాయిరాం (వల్లివూర్) అన్బాలగన్ (తిరునెల్వేలి) డా॥ నాథన్ (నాగర్‌కోయిల్) క్రిష్ణరాజన్ (వడకంకులము) మరియు సోదరి డా॥ రాజ్యలక్ష్మి (తిరునెల్వేలి) లకు వాలంటీర్ల నుండి మంచి సహకారము లభించింది. ఈ కార్యక్రమాలను తంజావూర్ మరియు దగ్గరి సెంటర్లలో ZIC సో॥ .B.S మురుగన్ స్థానికి ప్రిసెప్టర్లు సో॥ సుబ్రమణియన్, సో॥ పొయ్యమొజి మరియు సోదరి కామాక్షిలతో కలిసి నిర్వహించారు. మాష్టర్ ఉనికి అన్ని కార్యక్రమాలలో విస్తరించి ఉంది, వారు అన్ని సంస్థల్లో ఈ కార్యక్రమాలు ప్రారంభమవటానికి తలుపులు తెరుస్తున్నట్లుంది.



# ఆనంద్ ఆశ్రమం, గుజరాత్

## కాంతి కేంద్రం

కాబట్టి మనము మాష్టర్‌ని మనము ఏమి కావాలో దానికి చిహ్నంగా ఉపయోగించుకోవాలి, మన అంతరంగములోకి చూసుకొని సహజమార్గము మనకు ఏమి చెప్తోందో గమనించాలి. అప్పుడు మనము ప్రశాంతముగా అన్నింటినీ విస్మరించి ఈ మార్గములో కొనసాగుతాము. లక్ష్యము నా ముందుంది, దానిని నేను చేరుకోవాలి. అది నేను ఏమి అవ్వాలో నాకు సూచిస్తుంది. నాలో చూసుకోవడము ద్వారా నన్ను ఎలా మలుచుకోవాలో, దేనిని చేర్చుకోవాలో లేదా త్యజించాలో తెలుస్తుంది. అది చాలా సులభమైన, సున్నితమైనదిగా మరియు మన యాత్రను అనుకూలమైనదిగా చేసి లక్ష్యాన్ని త్వరగా చేరుకునేలా చేస్తుంది.

29 జనవరి 2004 గుజరాత్, ఆనంద్ వద్ద మాష్టర్ ప్రసంగం







'అనంద్‌లో ఉన్న ఆశ్రమానికి మాష్టర్‌గారు 'ఆనందాశ్రమము' అని పేరు పెట్టారు, ఎందుకంటే ఇక్కడ మనము అమితమైన ఆనందాన్ని చూడగలము. ఆనంద్ ఒక జిల్లా ప్రధాన నగరము, ఇది అహ్మదాబాద్ మరియు వడోదరాల మధ్య ఉంది. ఇది అమూల్ కంపెనీ ఉత్పాదనలకు, IRMA మరియు NDDB, భారత దేశములో 'వైట్ రెవెల్యూషన్'కు ప్రసిద్ధి.

మాష్టర్ 80ల్లో, 90 తొలినాళ్ళలో తరచుగా సందర్శించడముతో ప్రశస్తిగాంచింది. సులోచనా మామీ1992–93లో కొన్ని నెలలు ఆనంద్‌లో చికిత్స తీసుకున్నారు. మాష్టర్‌గారు IRMA, నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ మరియు పశు వైద్య కళాశాలలో ఉపన్యాసాలు ఇచ్చారు. 1995లో సో॥ భార్గవ అతని ప్లాటులో కొద్ది భాగములో ఒక షెడ్డు వేసి SRCM ధ్యానమందిరన్ని నిర్మించడానికి మాష్టర్ అనుమతించారు. మాష్టర్ దానికి మండపము అని పేరు పేట్టారు. 1996లో సోదరి అంజనా నగార్ ఆనంద్‌కి 5లో కి.మీ. దూరములో హడ్గుడ్ గ్రామము వద్ద ఒక చిన్న స్థలాన్ని ఆశ్రమ నిర్మాణానికి వినయ పూర్వకముగా బహుకరించారు. 1997లో మాష్టర్ ఆశ్రమ స్థలాన్ని సందర్శించి కాలనీకి శ్రీ రామచంద్రాపురము అని పేరు పెట్టారు. సెప్టెంబర్ 5,2000న మాష్టర్‌గారి అనుమతితో అప్పటి ZIC సో॥ మధుకర్ కొచ్చర్ ధ్యానమందిరాన్ని ప్రారంభించారు. ఇది 150 మంది అభ్యాసీలు కూర్చోవడానికి అనుకూలముగా ఉంది. ఈ కార్యక్రమానికి ఆనంద్, వడోదరా, వనకోబ్రి మరియు నడియాడ్ సెంటర్ల నుండి దాదాపు 165మంది అభ్యాసీలు హాజరయ్యారు.

2004 జనవరి 30న మాష్టర్‌గారు ఆనంద్ సందర్శించారు. ఆశ్రమ స్థలములో నీరు లభ్యమవడముతో ఒపెన్ వరండా మరియు తోటను వృద్ధి చేశారు. సత్సంగ్ తరువాత మాష్టర్ ఆశ్రమ ముందు భాగములో కదంబ్ అనే చిన్న మొక్కను నాటారు. ఇప్పుడు ఈ చెట్టు 40అడుగుల ఎత్తు పెరిగి మిగతా చెట్లతో, పొదలతో ఆశ్రమానికి ఒక ప్రత్యేక అందాన్ని తెస్తోంది.





**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**
© 2011 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.